క్లుప్తంగా

డుంబ్రిగుడలో కుక్కల బెడద

డుంబ్రిగుడ: మండల కేంద్రం డుంబ్రిగుడలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని స్థానికులు తెలిపారు. రోడ్లపై పెద్ద సంఖ్యలో కుక్కలు తిరుగుతూ వాహనచోదకులపై దాడి చేస్తున్నాయని చెప్పారు. వారం రోజుల క్రితం ఓ పిచ్చి కుక్క దాడి చేయడంతో పలువురు గాయపడినట్టు తెలిపారు. వాటి బెడదను నివారించేందుకు పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

11న సత్య సాయి అఖండ భజన

అడ్డతీగల: స్థానిక మార్కెట్ వీధిలోని షిర్డీ సాయిబాబా ఆలయంలో ఈనెల 11 సత్య సాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో అఖండ భజన కార్యక్రమం నిర్వహించనున్నట్టు సత్య సాయి సేవా సమితి, సాయి లలిత సత్సంగ్, సాయి భజన మండలి ఓ ప్రకటనలో తెలిపాయి. ఆ రోజు మధ్యాహ్నం 1 గంట నుంచి 6.30 గటల వరకూ భజన కార్యక్రమం నిర్వహించనున్నట్టు పేర్కొన్నాయి.

సంత మైదానం చదును



అరకు సంతబయలు మైదానం చదును చేయిస్తున్న సంత పాటదారులు

డుంబ్రిగుడ: మండలంలోని అరకు సంతబయలు వారపు సంత మైదానాన్ని సంతపాటదారులు చదును చేయించారు. సంతబాట గోతులతో నిండిఉండడంతో వాహనదారులు, సంతకు వచ్చే వారు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో వారపు సంతపాటదారులు మోహన్, పుష్ప సొంత సొమ్ముతో సోమవారం ఆ ప్రాంతాన్ని చదును చేయించారు.

ఆయుష్మాన్ భారత్ కార్డుల పంపిణీ



కార్డులు పొందిన వారితో సర్పంచ్ సుభద్ర

గూడెంకొత్తవీధి: గూడెం సర్పంచ్ కొర్రా సుభద్ర సోమవారం ఆయుష్మాన్ భారత్ కార్డులను పంపిణీ చేశారు. గూడెం పంచాయతీ కార్యాలయంలో వీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నాగమణి, రాజులమ్మ, కోఆప్షన్ సభ్యులు దావీద్, వైఎస్సార్ సీపీ నాయకుడు అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ నూతన కార్యవర్గం



నూతన కార్యవర్గ సభ్యులు

జి.మాడుగుల: మండలంలోని కె.కోడాపల్లి మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం యూటీఎఫ్ మండల నూతన కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. జిల్లా కార్యదర్శి ఎం.ధర్మారావు ఆధ్వర్యంలో ఈ ఎన్నిక నిర్వహించారు. మండల అధ్యక్షుడిగా శెట్టి గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా కిల్లో కళారావు, ఉపాధ్యక్షులుగా ఎం.శ్రీను, డి.సింహాద్రి, కోశాధికారిగా కె.ఈశ్వర్ నాయుడు, మహిళా కమిటీ కన్వీనర్‌గా కె.విమలకుమారి, సీపీఎస్ కన్వీనర్‌గా జె.సింహాచలం, ఆడిట్ కమిటీ సభ్యుడు ఎస్. చిరంజీవి, జిల్లా కౌన్సిలర్‌గా ఎ.రమ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



బ్యాగులు పంపిణీ చేస్తున్న హెచ్ఎంలు, నాంది ఫౌండేషన్ ప్రతినిధులు

ముంచంగిపుట్టు: మండలంలోని జోలాపుట్టు పంచాయతీ కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాంది ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్యాగులు, పెన్నులు,డ్రాయింగ్ పుస్తకాలు, రెయిన్‌కోట్‌లను సోమవారం హెచ్ఎంలు రత్నకుమారి,లావణ్య, ప్రాజెక్టు ఆఫీసర్ లక్ష్మీపార్వతి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామన్న,కొండపడాల్, భవానీ,సుస్మిత,నాంది సీపీ విజయదుర్గ పాల్గొన్నారు.

బడుగుల బతుకులు మార్చిన పాదయాత్ర

వైఎస్సార్‌సీపీ జాతీయ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాదయాత్ర చేపట్టి ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా ఆ పార్టీ నేతలు పెద్ద ఎత్తున సంబరాలు జరిపారు. రోగులకు పాలు, రొట్టెలు పంపిణీ చేశారు.

- ఆ నడకే సంక్షేమ ఉద్యమానికి నాంది
- పాదయాత్ర చేపట్టి ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా ఘనంగా వేడుకలు



పాడేరులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న సీదరి రాంబాబు, సూరిబాబు

పాడేరు రూరల్ : వైఎస్సార్‌సీపీ జాతీయ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్ర పేరు చేపట్టిన సుదీర్ఘ పాదయాత్ర ఓ మహత్తర కార్యక్రమమని, పాదయాత్ర చేయడం ద్వారా బడుగు, బలహీన వర్గాల బతుల్లో వెలుగులు వచ్చాయని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సీదరి రాంబాబు, ఏఎంసీ చైర్మన్ కతంగి సూరిబాబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్‌పర్సన్ ఎం.సరస్వతి అన్నారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాదయాత్ర ప్రారంభించి ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ఆదేశాల మేరకు సోమవారం పాడేరు పాత బస్టాండ్ వద్ద వేడుకలు నిర్వహించారు. మహానేత దివంగత వైఎస్సార్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం విగ్రహం వద్దే కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు వనుగు బసవన్నదొర, సర్పంచ్‌లు వంతాల సీతమ్మ, వంతాల రాంబాబు, సామేలి లక్ష్మణ్‌రావు, కుర్రబోయిన సన్నిబాబు, వంతాల బొంజుబాబు, ఎంపీటీసీలు కుంతూరు నర్సింహమూర్తి, రామకృష్ణ, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు సిరగం దశమూర్తి, మండల ఉపాధ్యక్షుడు పి. సత్యనారాయణ, గబ్బాడ రాజారావు, గ్రామ సచివాలయ కన్వీనర్లు పలాసి రామారావు, ముదిలి సత్యనారాయరణ, ఎం. కన్నాపాత్రుడు, సీనియర్ నాయకులు గల్లెలి లింగమూర్తి, మోదా బాబురావు, కుంతూరు బొంజుబాబు, ముదిలి సుదర్శన్, గెమ్మెలి ఈశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్‌ను కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

చింతపల్లిరూరల్: వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప యాత్ర ప్రారంభించి ఆరేళ్లు పూర్తి అయిన సందర్భంగా మండల కేంద్రంలో ఎంపీపీ కోరాబు అనూషదేవి, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్యలు దివంగతనేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దురియా పుష్పలత,ట్రైకార్ డైరెక్టర్ లోవరాజు, వైస్ ఎంపీపీ వెంగళరావు, ఎంపీటీసీలు ధారలక్ష్మి, జయలక్ష్మి, కో–ఆప్షన్ సభ్యుడు నాజర్‌వలీ, ముఖ్య నాయకులు రఘునాథ్, శ్రీరాములు,జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.



చింతపల్లిలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ అనూషదేవి, జెడ్పీటీసీ బాలయ్య

జి.మాడుగుల: మండల కేంద్రం జి.మాడుగులలో సోమవారం వైఎస్సార్‌సీపీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కె.సత్యనారాయణ, ఎంపీటీసీలు మత్స్యరాస విజయకుమారి, గబ్బాడి సన్యాసిదొర, కె.చిన్నారావు, సర్పంచ్ కిముడు రాంబాబు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఎస్.మత్స్యకొండంనాయుడు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి ఎల్.కళ్యాణం, వైఎస్సార్‌సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు పాంగి అంద్రయ్య, నాయకులు సూర్యప్రకాష్‌నాయుడు, పాంగి చిట్టిబాబు, వంతాల రమణ, కోరాబు కొండబాబు, మత్స్యంనాయుడు, శ్రీనివాసనాయుడు, వేణుబాబు, నర్సిమూర్తి, ఉమా కళ్యాణం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



జి.మాడుగులలో సంబరాలు నిర్వహిస్తున్న వైస్ ఎంపీపీ సత్యనారాయణ, నాయకులు

అడ్డతీగల: ప్రజాసంకల్ప పాదయాత్ర చేపట్టి ఆరేళ్లు గడిచిన సందర్భంగా అడ్డతీగలలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు సోమవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఎంపీపీ బొడ్డపాటి రాఘవ, మండల జేసీఎస్ కన్వీనర్ నక్కా మోహన్,అడ్డతీగల సర్పచ్ పప్పుల చిట్టమ్మ, పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



అడ్డతీగలలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

రంపచోడవరం: వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జల్లేపల్లి రామన్నదొర ఆధ్వర్యంలో స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి ఎంపీపీ బందం శ్రీదేవి, జెడ్పీటీసీ పండా వెంకటలక్ష్మి, అన్నవరం దేవస్థానం డైరెక్టర్ కారుకోడి పూజలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఉలవల లక్ష్మి, తుర్రం వెంకటేశ్వర్లుదొర, పార్టీ నాయకులు పండా రామకృష్ణదొర, పాలొజు కాంతం, కాపారపు రూతూ, దండంగి సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి : స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు కేక్ కట్ చేశారు. తొలుత స్థానిక అల్లూరి జంక్షన్, గాంధీబొమ్మ సెంటర్లలో గల దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, పార్టీ జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, సర్పంచ్ చీడి శివ, నాయకులు చీడిపల్లి అప్పారావు, శాంతకుమారి, నాగులాపల్లి కుశరాజు, కనిగిరి దుర్గాప్రసాద్, చింతలపూడి వెంకటరమణ, వీరబాబు, మోర్త అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

గంగవరం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కేక్ కట్ చేసి, సంబరాలు జరిపారు. ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ బేబీరత్నం, పార్టీ మండల ఇన్‌ఛార్జ్ రఘునాథ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పాలు, రొట్టెలు పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీ కుంజం గంగాదేవి, డీసీసీబీ మాజీ డైరెక్టర్ యెజ్జు వెంకటేశ్వరరావు , సచివాలయాల మండల కన్వీనర్ శ్రీను, మొల్లేరు సొసైటీ డైరెక్టర్ పండా సిద్ధార్థ, సర్పంచులు శివదొర, కె.లక్ష్మి, లీలావతి తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎటపాక: మండలంలోని రాజుపేటలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ముందుగా వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచారు. అనారోగ్యంతో హైదరాబాదులో చికిత్స పొందుతున్న సజ్జల వంశీకృష్ణకు ఎమ్మెల్సీ అనంత బాబు,ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ఆదేశాలతో మండల కమిటీ ఆధ్వర్యంలో రూ.18వేల నగదుఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ ఉబ్బా సుస్మిత, పార్టీ మండల కన్వీనర్ తానికొండ వాసు,జేసీఎస్ కన్వీనర్ గోసు ప్రశాంత్, ఎంపీటీసీలు వెంకట్రామిరెడ్డి,సర్పంచ్ ఆదినారాయణ,నాయకులు కురినాల వెంకట్,కన్నాయిగూడెం సచివాలయ కన్వీనర్ శివబాబు,గుండాల ఉపసర్పంచ్ శశికుమార్,కృష్ణ,రాము,కుమార్, రాంప్రసాద్,నాగమణి,వెంకటరత్నం,సింహాచలం, శివ తదితరులున్నారు.



రాజుపేటలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు



రంపచోడవరంలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



రాజవొమ్మంగిలో రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



గంగవరం పీహెచ్‌సీలో రొట్టెలు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కేంద్రప్రభుత్వ విధానాలతో నష్టపోతున్న గిరిజనులు

పాడేరు రూరల్: కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల గిరిజనులు నష్టపోతున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ తెలిపారు. సోమవారం పాడేరులో నిర్వహించిన సీపీఐ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజనుల పక్షాన పోరాటం చేస్తున్నామని చెప్పారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు సీపీఐ సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కూడా రాధాకృష్ణ, నాయకులు కమిడి సింహాచలం, రాజశేఖర్, రాజు, నాయుడు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ

టూరిజం కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

అరకులోయ రూరల్: తమ సమస్యలు పరిష్కరించడంలో ఏపీ టూరిజం అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని, ఇప్పటికైనా స్పందించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని ఏపీ టూరిజం కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంగరాజు తెలిపారు. స్థానిక ఏపీ టూరిజం హరిత అతిథి గృహంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ సమస్యలను పరిష్కరించాలని సెప్టెంబర్ నెలలో సంబంధిత ఉన్నతాధికారులను కోరామని, కనీసం స్పందించకపోవడం బాధాకరమని చెప్పారు. ఇప్పటికీ స్పందించకపోతే ఈనెల 11 నుంచి సమ్మెకు సిద్ధమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టూరిజం కార్మికుల సంఘం నాయకులు బాబూరావు, ఒన్నది, అంజలిరావు, మహేష్,మోహన్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు గంగరాజు

రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ



భూమిపూజ చేస్తున్న ఎంపీపీ అనూషదేవి, జెడ్పీటీసీ బాలయ్య

చింతపల్లిరూరల్: మండలంలో కిటుముల పంచాయతీ పలాడ గ్రామంలో రూ.30 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం ఎంపీపీ అనూషదేవి, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ఇచ్చిన హామీ మేరకు రోడ్డు మంజూరు చేశారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవణమ్మ, ట్రైకర్ డైరెక్టర్ లోవరాజు, పీఆర్ జేయి బాలకిశోర్, వైస్ సర్పంచ్ బద్రి, పార్టీ నాయకుడు సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

కోదులను స్థానిక గిరిజనులుగా గుర్తించాలి

రంపచోడవరం: రాజవొమ్మంగి మండలం చెరుకుముపాలెం పంచాయతీ సంజీవనగర్ గ్రామ అటవీ ప్రాంతంలో నివసిస్తున్న కోదు జాతివారిని స్థానిక గిరిజనులుగా గుర్తించాలని కోరుతూ రంపచోడవరం ఐటీడీఏ ఎదుట సోమవారం ఆందోళన నిర్వహించారు. ఆదివాసీ గిరిజన సంఘం రంపచోడవరం డివిజన్ సీపీఐ వినోద్ మిశ్రా ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావు ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. ఈ సందర్భంగా గణేశ్వరరావు మాట్లాడుతూ అటవీశాఖ అధికారులు కోదుల గుడిసెలను కొంతకాలం క్రితం కాల్చివేశారని, దీనిపై హైకోర్టులో కేసు నడుస్తోందన్నారు. ఎంతో కాలంగా అక్కడే ఉంటూ జీవనం సాగిస్తున్న కోదులను ఆదుకోవాలని కోరారు.



రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న కోదులు

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల పర్యటన రేపు

రాజవొమ్మంగి : గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్‌లు బుధవారం మండలంలోని పర్యటించనున్నారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ తెలిపారు. జడ్డంగి పంచాయతీలోని జమ్మిచావడి, కొత్తవీధి, చిన్నయ్యపాలెం గ్రామాల్లో వారు పర్యటిస్తారని చెప్పారు.

నూకాంబిక పంచలోహ విగ్రహం వితరణ

మాడుగుల రూరల్: కె.జె.పురం చెరకు కాటా ఆవరణలో నూకాంబిక ఆలయానికి అమ్మవారి పంచలోహ విగ్రహాన్ని గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు భీశెట్టి ముత్యాలనాయుడు, వెంకటలక్ష్మి దంపతులు బహూకరించారు. దీన్ని సోమవారం ఆలయ కమిటీ వారికి అందజేశారు. నూకాంబిక భజన బృందం, అర్చకులు ఇక్కడ విగ్రహానికి నిత్య పూజలు చేస్తారని ఆలయ కమిటీ వారు తెలిపారు.



దాతలు అందించిన పంచలోహ విగ్రహం

నేడు యూటీఎఫ్ మండల కౌన్సిల్ సమావేశం

గంగవరం: స్థానిక ఎంపీపీ పాఠశాలలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ మండలశాఖ నూతన కౌన్సిల్ సమావేశం నిర్వహించనున్నట్టు యూటీఎఫ్ మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు కె.రఘుబాబుదొర, రాంబాబుదొర తెలిపారు. ఈ సమావేశంలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకర వర్మ , జిల్లా కోశాధికారి కె.కృష్ణ, జిల్లా నాయకులు ఆదిరెడ్డి ముఖ్యఅతిథులుగా పాల్గొంటారని పేర్కొన్నారు.

కలెక్టర్ దృష్టికి జడ్డంగి సమస్యలు

రాజవొమ్మంగి: మండలంలోని జడ్డంగి పంచాయతీలోని పలు సమస్యలను సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, గడుకుర్తి సర్పంచ్ సవిరెల చంద్రుడు పాడేరు వెళ్లి కలెక్టర్ దృష్టికి సోమవారం తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వినతి పత్రం ఇచ్చారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించారని మురళీకృష్ణ తెలిపారు.

ఐటీడీఏ పీవో దృష్టికి పలు సమస్యలు



ఐటీడీఏ పీవో కావూరి చైతన్యకు వినతి పత్రం ఇస్తున్న ఎంపీపీ పాయం రంగమ్మ, రైతులు

కూనవరం: చినార్కూరు పంచాయతీ జిన్నెలగూడెం గ్రామానికి చెందిన పలువురు రైతులు ఎంపీపీ పాయం రంగమ్మ, సర్పంచ్ సున్నం అభిరామ్ ఆధ్వర్యంలో చింతూరు ఐటీడీఏ పీవో కావూరి చైతన్యను సోమవారం ఆయన చాంబర్‌లో కలిసి సాగు కష్టాలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. పలుసమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు.

వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు ఎండిపోతున్నాయని, సాగునీటి సౌకర్యం లేక కొంత మంది రైతులు సకాలంలో పంటలు వేయలేక పొలాలను బీళ్లుగానే ఉంచారని తెలిపారు. శబరినది నుంచి ఎత్తిపోతల పథకం ద్వారా తమ పొలాలకు సాగునీరు అందించాలని ఆ వినతి పత్రంలో కోరారు. గిరిజన రైతులకు వ్యవసాయ పనిముట్లు, ఆయిల్ ఇంజన్లు, స్ప్రేయర్లు అందజేయాలని కోరారు.

పోలవరం నిర్వాసితులకు ప్రభుత్వ భూమి కేటాయించాలి

ఎటపాక: మండలంలోని ప్రభుత్వ భూములను పోలవరం నిర్వాసితులకు కేటాయించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సున్నం వెంకటరమణ కోరారు. ఆదివాసీలు భూపోరాటం చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా సోమవారం ఎటపాకలో ర్యాలీ నిర్వహించి, తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వెంకటరమణ మాట్లాడుతూ భద్రాది రాముడి భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు

చింతపల్లి మండల సమావేశం రేపు

చింతపల్లిరూరల్: స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపీడీవో ఆశాజ్యోతి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని ఆమె కోరారు.

అభివృద్ధి, సంక్షేమాన్ని తెలియజేయండి

ఎంపీపీ ఆనందరావు

వై.రామవరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన రెడ్డి సారథ్యంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలని ఎంపీపీ కడబాల ఆనందరావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ హాలులో సోమవారం 'ఏపీకి జగనే ఎందుకు కావాలి' అనే కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. అధ్యక్షత వహించిన ఎంపీపీ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఘన విజయం సాధించేలా కృషి చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ మామిడి అప్పారావు, జెడ్పీటీసీ కర్ర వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీలు ముర్ల జోగిరెడ్డి, వలాల విశ్వమ్మ, ఎంపీటీసీ వీరమళ్ల సుబ్బలక్ష్మి, జిల్లా నాయకుడు గుడ్ల త్రిమూర్తులు, మండల సచివాలయాల కన్వీనర్ కరణం కనకరాజు, మండల నాయకులు బి.రమేష్, పి.అబ్బాయి రెడ్డి, ఎం.భారతిబాబు, బి.నూకరాజు, వి.తిరుపతిరెడ్డి, పి.తమ్మిరెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో నిర్వహించే ఏపీకి జగనే ఎందుకుకావాలి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహణపై అవగాహన కల్పించి, కన్వీనర్లకు, గృహసారథులకు కిట్లు పంపిణీ చేశారు. అనంతరం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాదయాత్ర చేపట్టి ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా మహానేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కడబాల ఆనందరావు

సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం

అనంతగిరి: రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రేగబోయిన స్వామి తెలిపారు. ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో భాగంగా ఈనెల 9 నుంచి ప్రచారం చేయాలని తెలిపారు. స్థానిక హరిత రిసార్ట్స్‌లోని ఎంపీటీసీలు, సర్పంచ్లు, కన్వీనర్లు, గృహసారథులు, నాయకులు, కార్యకర్తలతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ 2024లోని మళ్లీ సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలని, అందుకు ప్రతి ఒక్కరూ కష్టపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు సింహాద్రి, అప్పారావు, సన్యాసిరావు, మార్కెట్‌యార్డు డైరెక్టర్ కొర్రా సూర్యనారాయణ, జేసీఎస్ కన్వీనర్ నవీన్, నాయకులు సుబ్బారావు, గంగులు, లక్ష్మణరావు, సతీష్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రేగబోయిన స్వామి

ఫీడర్ అంబులెన్స్ సిబ్బంది చిత్తశుద్ధితో సేవలందించాలి

హుకుంపేట: ఫీడర్ అంబులెన్స్ సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని మూడు జిల్లాల ప్రోగ్రాం మేనేజర్ శ్రీనివాసులు తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో జిల్లాలోని 42 బైక్ అంబు లెన్స్‌ల సిబ్బందికి రెండు రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో రోడ్డు సౌకర్యం సరిగ్గా లేకపోవడంతో వైద్య సేవలందక గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని చిత్తశుద్ధితో సేవలందించాలని తెలిపారు. రోజూ కనీసం ముగ్గురు నుంచి నలుగురు రోగులను ఆస్పత్రులకు తరలించే విధంగా పనిచేయాలన్నారు. ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు, సచివాలయం ఎంహెచ్‌డబ్ల్యూల వైద్య సిబ్బందికి అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ అధికారులు అరుణ్‌కుమార్, గజేందర్ తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ ఇస్తున్న ప్రోగ్రాం మేనేజర్ శీనివాసులు